క్లుప్తంగా

సురేంద్రనాథ్‌కు ఎమ్‌ఫిల్ పట్టా



సురేంద్రనాథ్‌కు ఎమ్‌ఫిల్ పట్టాను అందజేస్తున్న పీఠాధిపతి

శ్రీశైలం: 'శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు-కన్నడ భక్తుల చారిత్రక అధ్యయం'పై జరిపిన పరిశోధనకు గాను గంగాధరప్పగారి సురేంద్రనాథ్‌కు క్షేత్ర పరిధిలోని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠం ఎమ్‌ఫిల్ పట్టాను ప్రదానం చేసింది. సోమవారం మధ్యాహ్నం జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు యునివర్సిటీ ఇన్‌చార్జ్ పీఠాధిపతి డాక్టర్ ముసుగు శ్రీనివాసరావు మాస్టర్‌ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ పట్టాను పరిశోధన కర్తకు అందజేశారు. పరిశోధనకు రామిరెడ్డిచంద్రశేఖర్‌రెడ్డి పర్యవేక్షకులుగా వ్యవహించారని తెలిపారు.కార్యక్రమంలో బోధన సిబ్బంది ఇ.శోభన్‌బాబు, డాక్టర్ విశ్వనాథశాస్త్రి, బోధనేతరసిబ్బంది రమేష్‌బాబు,కె.బాబు పాల్గొన్నారు.

దేవస్థానం ఉద్యోగికి తీవ్ర అస్వస్థత

శ్రీశైలం: శ్రీశైలదేవస్థానంలోని వసతి విభాగంలో పర్యవేక్షకులుగా పనిచేస్తున్న విరూపాక్షయ్య సోమవారం అకస్మాత్తుగా తీవ్ర అస్వస్థతకు లోను కావడంతో దేవస్థానం వైద్యశాలకు తరలించారు. ఆయనను పరిశీలించిన డాక్టర్లు రక్తపోటు అధికం కావడం వలన బ్రెయిన్ హెమరైజ్ కు దారి తీసి పెరాలసిస్ స్ట్రోక్ వచ్చిందని నిర్ధారించారు. మెరుగైన వైద్యం కోసం దేవస్థానం అంబులెన్స్‌లో కర్నూలు వైద్యశాలకు తరలించినట్లు వసతివిభాగం ఏఈఓ మోహన్ తెలిపారు.

ఆదిదంపతులకు పల్లకీసేవ



పల్లకీసేవ నిర్వహిస్తున్న దృశ్యం

మహానంది: మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరీదేవి, మహానందీశ్వరస్వామి దంపతులకు సోమవారం రాత్రి పల్లకీసేవ నిర్వహించారు. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో అలంకార మండపంలో గణపతిపూజ, అలంకార పూజ, అలంకార హారతుల పూజలు శాస్త్రోక్తంగా చేపట్టారు. స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులను వేదపండితులు అర్చకులు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. గోమాతకు విశేషాలంకార పూజలు, బలిహరణ పూజల అనంతరం ఆలయ ప్రాకారాల్లో పల్లకీ ఉత్సవం కనులపండువగా జరిగింది. పూజా కార్యక్రమాల్లో వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మహానంది క్షేత్రంలో సోమవారం భక్తులరద్దీ నెలకొంది. ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయంలో భక్తులసందడి కొనసాగింది.


అడవులను రక్షించుకుందాం



శివపురం గ్రామంలో అటవీ సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కొత్తపల్లి: అడవులను, వన్యప్రాణులను రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొత్తపల్లి ఫారెస్టు బీట్ ఆఫీసర్ బాలయ్య అన్నారు. సోమవారం కొత్తపల్లి, శివపురం గ్రామాలలో కళాజాతా బృందంతో అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అడవులు మానవునికి జీవనాధారం కనుక వాటిని సంరక్షించుకోవాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. అడవులకు నిప్పుపెట్టడం, వన్యప్రాణులను వేటాడడం, చెట్లు నరకడం వంటివి చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌బీఓలు కృష్ణకాంత్, రాంబాబు, ప్రొటెక్షన్ వాచర్లు నరేష్, ఆనంద్, కళాజాత బృందం పాల్గొన్నారు.

ఉత్సవ మూర్తులకు విశేషపూజలు



ఉత్సవ విగ్రహాలకు పూజలు చేస్తున్న దృశ్యం

పాములపాడు: మండలంలోని బానుముక్కల గ్రామంలో శ్రీసీతారాముల, లక్ష్మణ, హనుమంతుడి ఉత్సవ విగ్రహాలకు సోమవారం విశేష పూజలు నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యావాచనము, దీక్షా ధారణ, మాతృకా పూజ, నవగ్రహ వాస్తు, భద్ర మండల, దేవతా కలశ స్థాపన పూజలు జరిపారు. సాయంత్రం అగ్ని ప్రతిష్ఠ, అంకురార్పణ, జలాధివాసం నిరాజన పూజలు చేశారు.

అక్కాచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- పొదుపు మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కు పంపిణీ



హాజరైన మహిళలు



పొదుపు సంఘాల మహిళలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

వెలుగోడు: అక్కచెల్లెమ్మలను ఆర్థికంగా అభివృద్ధి చేసి మహారాణులుగా చేయడమే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. ప్రస్తుత సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వైఎస్సార్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ ఆసరా మూడో విడతగా మండలంలో 879 స్వయం సహాయక సంఘాలకు రూ.7.26 కోట్ల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంటే ప్రతిపక్షాలకు, వారికి మద్దతు పలికే ఎల్లో మీడియా కు కడుపు మంటని ధ్వజమెత్తారు. అందుకే నిత్యం జగన్‌మోహన్ రెడ్డి పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం, ఇతర పార్టీలు నిత్యం ప్రభుత్వంపైన లేనిపోని తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు. ప్రజలను అభివద్ధి చేయాలని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతో పారదర్శకంగా నేరుగా వారి ఖాతాల్లోకే నగదును బదిలీ చేస్తున్నారన్నారు. దీన్ని చూసి ఓర్చుకోలేని వారు రాష్ట్రంలో అభివద్ధి లేదు అంటూ కొత్త ప్రచారాన్ని మొదలు పెట్టారన్నారు.

ఇచ్చిన మాట నెరవేరుస్తున్న సీఎం

అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాటను నెరవేరుస్తూ వరుసగా మూడో ఏడాది కూడా డ్వాక్రా రుణమాఫీకి 6 వేల కోట్ల రూపాయలు అకౌంట్లలో వైఎస్ జగన్ జమ చేశారని ఎమ్మెల్యే చెప్పారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో 19 వేల కోట్ల రూపాయలు మహిళల ఖాతాల్లో ఒక్క రుణమాఫీకే జమా అయ్యిందన్నారు. జగన్ రాకపోతే చంద్రబాబు కచ్చితంగా పథకాలన్నీ ఆపివేస్తాడని చెప్పారు.

రోడ్డు విస్తరణ బాధితులను ఆదుకుంటాం

వెలుగోడు, బండి ఆత్మకూరు మండలాల్లోని జగనన్న కాలనీల్లో కొన్ని ఇళ్లు జాతీయ రహదారి నిర్మాణంలో పోతున్నాయని, ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటానని, కొత్తగా ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని, నాయకులు మీ వద్దకు వచ్చి మభ్యపెడతారన్నారు. ప్రతిపక్షాల నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మవద్దని, ఈ ప్రభుత్వంలో మీకు మంచి జరిగితే మళ్లీ వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం మహిళలతో కలిసి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, సర్పంచ్ వేల్పుల జయపాల్, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సులేమాన్, నాయకులు దేశం తిరుపంరెడ్డి, ఇలియాస్ ఖాన్, షంషీర్ అలీ, అమీర్ అలీఖాన్, ఆసిఫ్ అలీఖాన్, గోవిందు, రమణ, నాగేశ్వరరెడ్డి, ముంతల విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు చికెన్‌బాబు, పల్లె వెంకట్రామిరెడ్డి, వంగాల నాగేశ్వర రెడ్డి, కేడీసీసీ డైరెక్టర్ నందిరెడ్డిగారి వెంకటేశ్వరమ్మ, మాధవరం సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



బండిఆత్మకూరులో సీఎం జగన్ చిత్రపటానికి మహిళలతో కలిసి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే

బండిఆత్మకూరు: అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తెలిపారు. సోమవారం పార్నపల్లె గ్రామంలో వైఎస్సార్ ఆసరా పథకం మూడో విడతగా మంజూరైన రూ. 7 కోట్ల చెక్కును పొదుపు మహిళలకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల కష్టాలను కళ్లారా చూశారన్నారు. పాదయాత్ర సందర్భంగా మహిళలు వచ్చి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు రుణమాఫీ చేయకుండా ఏ విధంగా మోసం చేశారో జగన్‌కు వివరించారన్నారు. దీంతో మహిళలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించిన జగన్ బ్యాంక్ లింకేజీ ద్వారా తీసుకున్న రుణాన్ని పూర్తిగా మాఫీ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. దీంతో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే 11.4.2019 వరకు ఎంత అప్పు ఉందో ఆ మొత్తాన్ని మొత్తం నాలుగు విడతలుగా చెల్లిస్తానని నిర్ణయించారన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే రెండు విడతలు మహిళా సంఘాలకు జమ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం మూడో విడతలో భాగంగా నంద్యాల జిల్లాకు రూ. 147 కోట్లు మంజూరు కాగా, శ్రీశైలం నియోజకవర్గానికి రూ 21 కోట్లు, బండిఆత్మకూరు మండలానికి రూ. 7 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా అన్ని అర్హతలు ఉండి లబ్ధి పొందని ఐక్య సంఘాలు ఏమైనా ఉన్నాయా అని సర్వే చేసి, 21 సంఘాలకు ఆసరా మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకున్నాట్లు వెల్లడించారు. కార్యక్రమంలో శిల్పా భువనేశ్వరరెడ్డి, ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, జెడ్పీటీసీ రామతొలిసెమ్మ, సర్పంచి షబ్బీర్, మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, ఉప సర్పంచి రామలింగేశవరరెడ్డి, పరమటూరు సహకార సంఘం చైర్మన్ శివలింగం, మాజీ జడ్పీటీసీ సభ్యుడు కంపమల్ల మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న మహిళలు

మహిళలకు పెద్ద పీట



ఆత్మకూరులో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న చైర్‌పర్సన్, పొదుపు మహిళలు



నందికొట్కూరులో మహిళలకు చెక్కు అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ కిషోర్

ఆత్మకూరు: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు పెద్ద పీట వేస్తున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ ఆసియామారూఫ్, కమిషనర్ శ్రీనివాస రావు అన్నారు. సోమవారం పట్టణంలోని 5,6 వార్డుల పరిధిలోని పొదుపు సంఘాలకు పెద్దపీర్ల వీధిలో 3వ విడుత వైఎస్సార్ ఆసరా వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళా అభివృద్ధికి కృషి చేస్తున్నారని, గత టీడీపీ ప్రభుత్వం మహిళల కోసం సంక్షేమ పథకాలు ఇస్తున్నామని నటించారే తప్పా కార్యరూపం దాల్చలేదన్నారు. మాట ఇస్తే కట్టుబడి ఉండే ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని, మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ పేద ప్రజలకు పెద్దపీట వేశారన్నారు. అనంతరం ఆసరా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అంతకుముందు రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మెప్మా అధికారి విజయభారతి, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు మార్కెట్‌యార్డ్‌లో ఆసరా కార్యక్రమం

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో మంగళవాం వైఎస్సార్ ఆసరా 3 వ విడత కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ, మండల అధ్యక్షుడు రాజమోహన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి హాజరవుతారని చెప్పారు.

నేడు సున్నిపెంటలో..

శ్రీశైలంప్రాజెక్ట్: రాష్ట్ర ప్రభుత్వం పొదుపు మహిళా గ్రూపులకు అందిస్తున్న ఆసరా 3 వ విడుత చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం మధ్యాహ్నం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి బాలునాయక్ తెలిపారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శ్రీశైలం, సున్నిపెంట, లింగాలగట్టు గ్రామాల్లోని 331 పొదుపుమహిళా సంఘాలలోని 3,147మంది లబ్ధిదారులకు ఆసరా పథకం చెక్కులు అందిస్తారన్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు సున్నిపెంటలోని రెడ్ల కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమానికి పొదుపు మహిళా సంఘాల సభ్యులు అందరూ హాజరుకావాలని కోరారు.

మహిళలను ఆర్థికంగా రాణించేందుకే వైఎస్సార్ ఆసరా

నందికొట్కూరు: స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు వైఎస్సార్ ఆసరాతో ఆర్థిక ప్రగతి లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ కిషోర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఏబీఎం పాలెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో 1, 22, 23వ వార్డులకు చెందిన 87 పొదుపు సంఘాలు వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు. పొదుపు మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కును అందజేశారు. థ్యాంక్యూ సీఎం సార్ అంటూ మహిళలు పెద్ద ఎత్తున్న నినాదాలు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ, చేయూత వంటి సంక్షేమ పథకాలు పేద మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు కుటుంబాన్ని ఆర్థిక ప్రగతి నడిపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సీఎంఎం శాంతకుమారి, సీఓలు అర్చన, వినయ్‌కుమార్, పట్టణ సమాఖ్య ప్రెసిడెంట్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల్లో పోషకాలు మెండు



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజలీదేవి

పాములపాడు: చిరుధాన్యాల్లో పోషకాలు అధికంగా ఉంటాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజలీదేవి అన్నారు.సోమవారం మండలంలోని బానుముక్కల ఎంపీయూపీ పాఠశాలలో చిరుధాన్యాల ప్రదర్శన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవడం వలన పిల్లల్లో శారీరక ఎదుగుదల ఉంటుందని చెప్పారు. బాలింతలు, గర్భిణులు కూడా చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో ఎదుగుతుందని వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వినీల రాణి, ఎఎన్‌ఎం కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్లు స్వామతి, మునెమ్మ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన సదస్సు

ఆత్మకూరు: మండలంలోని వెంకటాపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కిషోర బాలికలకు చిరుధాన్యా లపై అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవా రం నిర్వహించిన కార్యక్రమంలో చిరుధాన్యాల ద్వారా బాలికలకు ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయి...? వాటి ద్వారా ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకోవచ్చో బైర్లూటి వైద్యాధికారి గోపాల్ వివరించారు. ఏయో ఏయో ధాన్యాలు ఎలా ఉపయోగపడతాయే తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం షహనాజ్‌బేగం, అంగన్‌వాడీ కార్యకర్తలు కవి త,శివలింగం, మేరీ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

30న సీతారాముల కల్యాణం

నందికొట్కూరు: ఈ నెల 30వ తేదీన శ్రీరామ నవమి పండుగ సందర్భంగా మల్యాల గ్రామంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచు ఉమాదేవి సోమవారంతెలిపారు. 31న స్లో సైకిల్, స్పీడ్ సైకిల్, ట్రాక్టర్ రివర్స్, పాట్లేళ్ల పోటీలు ఉంటాయన్నారు.

సుంకేసులలో..

మిడుతూరు: మండలపరిధిలోని సుంకేసుల గ్రామంలో శ్రీ రామనవమిని పురస్కరించుకొని సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు శ్రీ రామదత్త ఆశ్రమ వ్యవస్థాపకులు జూలకంటి మల్లికార్జునరావు తెలిపారు. 28 నుంచి 31వ తేదీ వరకు వేడుకలు కొనసాగుతాయన్నారు. 30న ఉదయం 8 గంటలకు కల్యాణం, శ్రీ సీతారామ పట్టాభిషేకం, 31న పల్లకీసేవా, పారువేట కార్యక్రమాలు ఉంటాయన్నారు.

చిరుధాన్యాలు ఉత్పత్తి చేయాలి

జూపాడుబంగ్లా: రైతులు సేంద్రీయ పద్ధతుల్లో చిరుధాన్యాలను ఉత్పత్తి చేయడం అలవర్చుకోవాలని మండల వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి, వైకేపీ ఏపీఎం అంబమ్మ సూచించారు. సోమవారం మండల వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ రైతులకు రాయితీపై చిరుధాన్యాల విత్తనాలు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. రైతు మిత్ర గ్రూపుల ద్వారా రుణాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఎఫ్‌పీఓ సీసీ కరుణాకర్, ఎఫ్‌పీఓల సంఘం అధ్యక్షుడు జగదీశ్వరుడు, వైకేపీ సీసీలు పాల్గొన్నారు.

సమస్యలు రూపుమాపేందుకే 'స్పందన'

కొత్తపల్లి: గ్రామాల్లో సమస్యలను రూపుమాపేందుకే రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో కలసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. స్పందనలో భూముల సర్వేకు సంబంధించి రెండు అర్జీలు, పొలాలలో వ్యవసాయ బోర్లు వేసుకొనేందుకు 10 అర్జీలు వచ్చాయన్నారు.

పాములపాడు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారి జరిగిన స్పందనలో ఒక రైతు నుంచి మాత్రమే అర్జీ వచ్చిందని తహసీల్దార్ రత్నరాధిక తెలిపారు. యర్రగూడూరు గ్రామానికి చెందిన పదేవావత్ పెద్దరాముడు నాయక్ అనే రైతు భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అర్జీ ఇచ్చాడన్నారు.

సున్నా వడ్డీని సద్వినియోగం చేసుకోండి

పాములపాడు: రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సున్నా వడ్డీని సద్వినియోగం చేసుకోవాలని వేంపెంట సింగిల్ విండో సొసైటీ సీఈఓ భాస్కర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 2022–23 సంవత్సరానికి సంబంధించి వేంపెంట సొసైటీ నుంచి రైతు నేస్తం పథకం కింద 138 మంది రైతులకు రూ.8.50కోట్లు రుణాలిచ్చామన్నారు. కాగా ఇప్పటి వరకు 95శాతం రికవరీ అయ్యిందన్నారు. రాజన్న చేయూత పథకం కింద 51 మంది రైతులకు రూ.1.30 కోట్లు ఇచ్చామని, 90శాతం రికవరీ అయ్యిందని, పాడి పరిశ్రమ దీర్ఘకాలిక రుణాలు 70 మంది రైతులకు రూ.1.50 కోట్లు ఇవ్వగా 50శాతం రికవరీ చేశామని చెప్పారు. పంట రుణాలు 806 మంది రైతులకు రూ.2.50 కోట్లు ఇవ్వగా 50 శాతం రైతులు చెల్లించారని వివరించారు. కాగా మార్చి చివరి లోపు చెల్లించిన వారికి మాత్రమే సున్నా వడ్డీ వర్తిస్తుందని తెలిపారు.

దేవర ప్రశాంతంగా జరుపుకోండి

మహానంది: గాజులపల్లెలో పెద్దమ్మ దేవర ఉత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి గ్రామస్తులను కోరారు. మే నెలలో చేపట్టే ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లపై గ్రామానికి చెందిన పెద్దలు, నాయకులు సోమవారం నంద్యాల పట్టణంలోని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి నివాసంలో కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్యే శిల్పా వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా ఉత్సవాలను విజయవంతంగా చేసుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా అల్లీనగరం గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన రెండు కుటుంబాల్లో ఒకరికి ఆదివారం, మరొక బాధిత కుటుంబానికి సోమవారం ఆర్థిక సాయం అందించారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

కొత్తపల్లి: మండలంలోని పాత మాడుగుల గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో శివుని ఆలయ నిర్మాణానికి పురోహితులు విశ్వమూర్తి శర్మ, ప్రభాకర్ శర్మలు సోమవారం భూమిపూజ నిర్వహించారు. గ్రామంలో శివుని ఆలయం పురాతన కాలం నుంచి ఉండడంతో గ్రామస్తులు దాతల సహకారంతో నూతన ఆలయాన్ని నిర్మించుకోవాలని సంకల్పించారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న మల్లికార్జునరావు

మిడుతూరు: మండలంలోని సుంకేసుల గ్రామంలో శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆరుపండ్ల (పాలబండ బండలాగుడు పోటీలను) బండలాగుడు పోటీలను సోమవారం శ్రీరామదత్త ఆశ్రమ వ్యవస్థాపకులు జూలకంటి మల్లికార్జునరావు అట్టహాసంగా ప్రారంభించారు. పోటీల్లో పాములపాడు మండలం తుమ్మలూ రు గ్రామానికి చెందిన తెలుగు పల్లవి వృషభాలు ప్రథమ స్థానంలో నిలిచి రూ. 40,005 కైవసం చేసుకున్నాయి. దొర్నిపాడు గ్రామానికి చెందిన బత్తుల మనోహర్, వెల్దుర్తి మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన గొంది బజారు వృషభాలు (కంబైన్డ్ జత) రెండో స్థానంలో రూ. 30,006, జూపాడుబంగ్లాకు చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి ఎద్దులు మూడో స్థానంలో రూ.20016, కేతవం గ్రామానికి చెందిన రంగస్వామి, వీపనగండ్ల గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ (కంబైన్డ్ జత) నాల్గవ స్థానంలో నిలిచి రూ.10,008 గెలుచుకున్నా యి. కె. బొల్లవరం గ్రామానికి చెందిన తలారి వెంకటేశ్వర్లు, దేవేంద్రనాయక్ (కంబైన్డ్ జత) ఐదో స్థానంలో నిలువగా రూ.5,004 నగదును అందజేశారు.

30న ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

పగిడ్యాల: చెన్నకేశవస్వామి తిరునాల మహోత్సవ సందర్భంగా పగిడ్యాలలో ఈనెల 30వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహకులు పల్లె అశోక్‌రెడ్డి సోమవారం తెలిపారు. విజేత లకు వరుసగా రూ. 20 వేలు, రూ. 15 వేలు, రూ. 12 వేలు, రూ. 10 వేలు, రూ. 8 వేలు, రూ. 5వేల చొప్పున నగదు పారితోషికం అందిస్తామన్నారు. అలాగే 31న పాట్టేళ్ల పందెం, ఏప్రిల్ ఒకటో తేదిన 6 పళ్ల సైజ్ విభాగం బండలాగుడు పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగలవారు 9949493857, 99894 92112, 9866462272, 6304759065 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

31న బండలాగుడు పోటీలు

జూపాడుబంగ్లా: మండలంలోని తూడిచెర్ల గ్రామంలో ఈనెల 31న అంతర్‌రాష్ట్ర స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.విజేతలకు వరుసగా రూ.30వేలు, రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలు, రూ.9వేలు, రూ.8వేలు, రూ.7వేలు, రూ.6వేలు, రూ.5వేలు, రూ.4వేల బహుమతులు అందజేస్తాన్నారు. సెల్: 9849891875కు ఫోన్‌చేసి పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు.

ఎదురుపాడులో ..

కొత్తపల్లి: మండలంలోని ఎదురుపాడు గ్రామంలో ఏప్రిల్ రెండో తేదీన అంతరాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు జరగనున్నట్లు ఆలయ ధర్మకర్తలు చంద్రశేఖర్ రెడ్డి, రామలింగారెడ్డి సోమవారం తెలిపారు. నాలుగు పళ్ల విభాగం వృషభాలకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజేతలకు వరుసగా రూ.30,016, రూ.20,016, రూ.15,016, రూ.10,016, రూ.6,016, రూ.5,016, రూ.4,016, రూ.2,016 బహుమతులు అందజేస్తామన్నారు. 9885036724, 9052226501, 9676711671 నంబర్లను సంప్రదించాలన్నారు.

వలంటీర్‌పై దాడి.. కేసు నమోదు

పగిడ్యాల: మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదని వలంటీర్‌పై దాడికి పాల్పడిన ఘటనపై ముచ్చుమర్రి ఎస్‌ఐ నాగార్జున సోమవారం కేసు నమోదైంది. ఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు స్టేషన్ పరిధిలోని పడమర ప్రాతకోట గ్రామంలో బోయ మిద్దె రాజశేఖర్ గ్రామ వలంటీర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి ఇదే గ్రామానికి చెందిన వరుసకు అన్న అయిన బోయ మిద్దె తిరుమల నాయుడు అలియాస్ బాబు స్నేహితులతో కలిసి మద్యం తాగాలి రూ.6వేలు ఇవ్వాలని వలంటీర్‌ను వేధించాడు. ఇవ్వనని చెప్పడంతో కోపోద్రేక్తుడైన నిందితుడు వలంటీర్ తలపై రాయితో బలంగా దాడి చేసి గాయపర్చాడు. అడ్డు వెళ్లిన వలంటీర్ భార్య నాగదుర్గను కూడా దుర్భాషలాడి కొట్టారు.

మురిపిస్తున్న మట్టి పాత్రలు

- మార్కెట్‌లో అందుబాటులో మట్టి బాటిళ్లు, కూజలు, టీ కప్పులు
- కొనేందుకు ఆసక్తి చూపుతున్న వినియోగదారులు



పట్టణంలో విక్రయానికి ఉంచిన మట్టి పాత్రలు

నందికొట్కూరు: ఆధునిక జీవనశైలిలో మట్టికుండలు, పాత్రలు కనుమరుగవుతున్న పరిస్థితిని చూస్తున్నాం. మట్టి కుండలు, పాత్రల తయారీదారులు వినియోగదారులను ఆకర్షించడానికి సరికొత్త ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక్కడ తయారు చేసే మట్టిపాత్రలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చిన పాత్రలను విక్రయాలకు ఉంచుతున్నారు. సాధారణంగా కుండలు, కుళాయిలు అమర్చిన కుండలు అమ్మే విక్రయదారులు ఈ వేసవిలో సంథింగ్ స్పెషల్ అంటూ వినూత్న పాత్రలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు.

ఆకర్షిస్తున్న మట్టి బాటిళ్లు, కూజలు

ఈ వేసవిలో చాలామంది గతంలో ఆరోగ్యాన్ని ప్రసాదించిన నాటి మట్టిపాత్రల కొనుగోలుకే జనం మొగ్గు చూపుతున్నారు. దీంతో తయారీదారులు మట్టిపాత్రలకు ఆధునిక హంగులు దిద్దుతున్నారు. పట్టణంలో సుమారు పది మంది మట్టి పాత్రలు తయారు చేసి విక్రయిస్తున్నారు. వీరు కుండలతో పాటు మట్టితో తయారు చేసిన బాటిళ్లు, గ్లాసులు, కూజలు, టీకప్పులు, పూలకుండీలను ఆకర్షణీయంగా తయారు చేసి విక్రయానికి ఉంచుతున్నారు. వీటితో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వివిధ రకాల పాత్రలను తెప్పిస్తున్నారు. దీంతో జనం వీటిని కొనుగోలు చేసుకుంటున్నారు. బాటిల్ ఆకృతిలో ఉన్న మట్టి పాత్రలు వాటి పరిమాణం అనుసరించి రూ. 100 నుంచి రూ. 150, కూజాలు రూ. 250 నుంచి రూ. 320 వరకూ ధర పలుకుతుంది.

సీజన్‌లో అమ్మకాలు బాగున్నాయి



మట్టిపాత్రల తయారీనే మా వృత్తి. పూర్వం నుంచి వీటిపైనే ఆధారపడి బతుకుతున్నాం. ప్రస్తుతం వేసవి కాలంలో చూపరులను ఆకర్షించే పాత్రలు చేయాలని నిర్ణంచుకున్నాం. కొన్ని పాత్రలు ఇక్కడే తయారు చేస్తాం. కొన్నింటిని ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించాం. పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి, ఇతర మండలాల నుంచి వచ్చి కొనుగోలు చేస్తున్నారు.

– వెంకటేష్, మట్టిపాత్రల తయారీదారుడు